# పేట్‌బషీరాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీలు సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు







**పేట్‌బషీరాబాద్, కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
నగరంలోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించే క్రమంలో మంగళవారం పేట్‌బషీరాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ , సిబ్బంది, అలాగే డాగ్ స్క్వాడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.ఎన్.ఆర్ మాల్, రాయ్‌చందిని మాల్ పరిధిలో భద్రతా వ్యవస్థలను సవివరంగా పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా మాల్ వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది భద్రతా విధానాలను సమర్థంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించారు. దీనిపై ఏసీపీ పేట్‌బషీరాబాద్ సంబంధిత మాల్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ ఇన్‌ఛార్జీలకు తగు సూచనలు జారీ చేశారు. ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత పటిష్ఠంగా చేపట్టాలని, ఎప్పటికప్పుడు తనిఖీలు కొనసాగుతాయని ఏసీపీ హెచ్చరించారు.

# టీ పీ ఎస్ మధు పై డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన

**- బి ఆర్ ఎస్ నాయకుడు పుప్పాల భాస్కర్**
**ప్రజల సమస్యలను పరిష్కరించడం**
**- జిహెచ్ఎంసి అధికారుల బాధ్యత**


To
The Public Information Officer,
Quthbullapur Circle – 25,
Kukatpally Zone, GHMC,
Hyderabad.

Sir / Madam,

Thanking you,
Yours faithfully,
Nehal

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రగా టూల్స్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమాచారం కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు వేసిన బిఆర్ఎస్ పార్టీ 129వ సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ పై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారి అవమానకరంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది.





నెలరోజులు గడిచినా ఆర్టీఐకి సమాధానం ఇవ్వకపోవడంతో పాటు, సంబంధిత అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో పుప్పాల భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం రోజున జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సెక్షన్ (టిపిఓ) టి పి ఎస్ అధికారి మధు కుమార్‌ను కలవగా, ఆయన "ఫిర్యాదులు చేస్తూ డబ్బులు వసూలు చేసేందుకు తిరుగుతావా?" అంటూ అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ "ప్రజా ప్రయోజనాల కోసం ఆర్టీఐ వేస్తే అవమానించబడుతున్నామా? ప్రజా ప్రతినిధిగా, సమాజ ప్రయోజనాల కోసం అడిగే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని అన్నారు. అధికారులు ఈ విధంగా ప్రవర్తించడం బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ౹ "జిహెచ్ఎంసి అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి, కానీ ఫిర్యాదు చేసిన వారినే అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అవుతుందన్నారు. దీనిపై కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పణపుప్పాల భాస్కర్ టీపీఎస్ మధు కుమార్‌పై డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించారు. ప్రగా టూల్స్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ విచారణ చేపట్టి, ప్రజలకు ఆర్టీఐ సమాధానం ఇవ్వని అధికారులపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు.ప్రజా ప్రయోజనాల పట్ల జిహెచ్ఎంసి తీరుపై విమర్శలు "ప్రజలతో గౌరవంగా వ్యవహరించే విధానాన్ని జిహెచ్ఎంసి లో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రజా హక్కుల కోసం పోరాడే వారిని అవమానించే అధికారులపై ప్రభుత్వం దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలి" అని పుప్పాల భాస్కర్ స్పష్టం చేశారు."ప్రజల సమస్యలను పరిష్కరించడం జిహెచ్ఎంసి అధికారుల బాధ్యత అని అన్నారు. కానీ ఇప్పుడు ప్రజలే అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్నారు" అని ౹ పుప్పాల భాస్కర్ విమర్శించారు

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ ఇంటింటి ప్రచారం







**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : మల్లికార్జున్** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని వినాయకనగర్, హరిజన బస్తీ, శివాజీ నగర్, సిద్ధి వినాయకనగర్, బాలాజీ నగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం మంగళవారం నాడు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హెచ్. హనుమంతరావు , జనగాం మాజీ ఎమ్మెల్యే మరియు జనగాం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు , తెలంగాణ మత్స్యకార సంఘం చైర్మన్- మెట్టు సాయికుమార్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ , కార్వాన్ నియోజకవర్గ మహిళా ప్రెసిడెంట్ మాధవి అలాగే స్థానిక నాయకులు సత్యన్న గారు, లడ్డు , జ్యోతి గ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలతో నేరుగా మాట్లాడుతూ.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందని పేర్కొంటూ ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా మరియు ?500కే ఎల్పీజి సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.. ఫ్రీ బస్సు సౌకర్యం ను అందజేస్తున్నామని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని ప్రచారంలో పాల్గొన్న నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ప్రతి మహిళ ఈ ప్రజాస్వామ్యం మార్పులో భాగస్వామి కావాలి.. జూబ్లీహిల్స్ విజయన్ని మహిళలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి ప్రతిబింబంగా నిలవాలి అని అన్నారు.

# సూర్యాపేట- తుంగతుర్తి రహదారి నిర్మాణం చేపట్టాలి



**తుంగతుర్తి, నవంబర్ 04 :** తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి, కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సూర్యాపేట- తుంగతుర్తి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి రెండేండ్లు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే ప్రధాన రహదారి, కల్వర్టు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు డిమాండ్ చేశారు.రోడ్డు పొడవున డివైడర్ ఉండడంతో ఎత్తు ప్రాంతాల నుంచి మినీ ట్యాంక్ బండ్ (కేసరి సముద్రం చెరువు) వైపు వెళ్లాల్సిన వర్షం నీరు ప్రధాన రోడ్డుపై నిలిచిపోయింది. పోలీసులు వాహనాలను మళ్లించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. డివైడర్ నాలుగు ఫీట్ల ఎత్తులో ఉండడంతో వర్షపు నీరుతో నిండిపోయాయి. విద్యా సంస్థలు వదిలే సమయంలో ఒక్కసారిగా స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు రోడ్లపైకి రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.రహదారి నిర్మాణం కోసం రూ.6 కోట్లు డ్రా చేసుకుని, కేవలం మోరీలు వేసి వదిలేశారని ఆరోపించారు. అతి త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నాగరాజు, గాజుల ర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేశ్, యల్లబోయిన భిక్షం, సుధాకర్, సాయికృష్ణ, బండి నవీన్ పాల్గొన్నారు.

# బాలానగర్‌లో క్రికెట్ తగవు హత్యగా మారింది నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు

**- మద్యం మత్తులో మాటల తగవు ఘర్షణగా మారి హత్య౼ సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదన**







**(బాలానగర్‌వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
బాలానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న హత్య కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు బాలానగర్ ఏసిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించిన ఏసిపి నరేష్ రెడ్డి. ఈ మేరకు ఈ కేసు క్రైమ్ నంబర్ 581/2025 కింద భారత న్యాయ వ్యవస్థ 103(1) సెక్షన్ ప్రకారం నమోదు చేయబడింది అని తెలిపారు. సాంకేతిక ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు.

**- ఘటన వివరాలు**

నవంబర్ 3న సాయంత్రం సుమారు నాలుగు గంటల ముప్పై నిమిషాల సమయంలో బాలానగర్ పోలీసులకు గుడిమెంట్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పక్కన రక్తపు మడుగులో ఒక వ్యక్తి మృతిచెందినట్లు సమాచారం అందినట్లు చెప్పారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా, శరీరంపై అనేక కత్తిపోట్ల గాయాలు కనిపించాయి అన్నారు. మృతుడిని మొహమ్మద్ గఫూర్ (వయసు 39 సంవత్సరాలు), వృత్తి చెఫ్, వట్టేపల్లి, హైదరాబాద్ ప్రాంతానికి చెందినవాడని అతని సోదరుడు మొహమ్మద్ రషీద్ గా గుర్తించారు.

**- నిందితుడి వివరాలు**

సిధపురం అజయ్, వయసు 24 సంవత్సరాలు, తండ్రి పేరు రాము, నివాసం బాలానగర్ అని నిర్ధారించారు.

**- తగవు నుంచి హత్యకు**

పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం ౹ సంఘటన జరిగిన రోజున నిందితుడు అజయ్, మృతుడు గఫూర్, అతని స్నేహితుడు కలిసి మద్యం సేవించి ఫుట్‌పాత్ వద్ద కూర్చున్నారు. ఆ సమయంలో గఫూర్, అజయ్‌ను అక్కడి నుండి వెళ్లమని అడగడంతో వాగ్వాదం ప్రారంభమైంది. ఆ వాగ్వాదం తీవ్రరూపం దాల్చి గఫూర్, అజయ్‌ను తన్నడంతో అతను కిందపడ్డాడు అని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన అజయ్ లేచి గఫూర్‌ను గట్టిగా దెబ్బ కొట్టాడు. పరిస్థితి మరింత ఉద్రిక్తం కావడంతో భయపడ్డ నిందితుడు తన వద్ద ఉన్న ఫలకత్తిని తీసుకుని గఫూర్ ఛాతి, మెడ, భుజం ప్రాంతాల్లో పలు సార్లు పొడిచాడు. గాయాల తీవ్రతకు గఫూర్ అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం నిందితుడు కత్తిని సమీప పొదల్లో పడేసి అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు.

**- స్వాధీనం చేసుకున్న వస్తువులు**

ఘటన స్థలంలో నుండి ఒక స్టెయిన్లెస్ స్టీల్ కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

**- పోలీసుల దర్యాప్తు ప్రశంసనీయం**

ఈ కేసు ఛేదనలో కోటి రెడ్డి (పోలీస్ అధికారి), నరేష్ రెడ్డి (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, బాలానగర్ డివిజన్), ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ సరిత రెడ్డి తదితరులు కీలక పాత్ర పోషించారు. వారితో పాటు పోలీసులు అశోక్, శ్రీశైలమ్, ఇఫ్తేకార్, ఎలియాస్, మధుసూదన్, జకీర్, శ్రీనివాస్, నరేష్ మరియు హెూంగార్డులు మేరాజ్, రత్నయ్య కృషి తో కేసును వేగంగా ఛేదించారు. వారి సమన్వయంతో హత్య తక్కువ సమయంలో ఛేదించగలిగినట్లు అధికారులు తెలిపారు.

